నమస్తే తెలంగాణ
తెలంగాణ జైత్రయాత్ర 2023
హైదరాబాద్ | శనివారం 4 నవంబర్ 2023 www.ntnews.com

**దటీజ్ తెలంగాణ**



**సంక్షేమం**

2015-16లో వైద్యారోగ్యశాఖకు బడ్జెట్‌లో రూ. 4,932 కోట్లు కేటాయిస్తే, 2023-24 బడ్జెట్‌లో ఇది రూ. 12,364 కోట్లకు చేరింది. తలసరి వైద్య బడ్జెట్ కేటాయింపు రూ. 3,532తో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉన్నది. రాష్ట్రం ఏర్పడిన ప్పుడు ఐదుగా ఉన్న మెడికల్ కాలేజీల సంఖ్య ప్రస్తుతం 26కు చేరింది.

సబ్బండ వర్గాల్లో గుణాత్మక మార్పు తీసుకురా వడంతో పాటు కులవృత్తులను ప్రోత్సహించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడంలో భాగంగా రూ.1100 కోట్లతో తెలంగాణ సర్కారు గొర్రెల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మొదటి విడతలోనే 82.64లక్షలకు పైగా గొర్రెలను లబ్ధిదారులకు అందజేసింది.

**గొర్రెల పంపిణీ**

| | |
|---|---|
| పథకం ప్రారంభం | 2017 |
| గొర్రెల పంపిణీ | 82,64,000 |
| ఖర్చు | 5.64 కోట్లు |

▪ ఏరియల్ వ్యూ: నర్సాపూర్




నర్సాపూర్... ప్రకృతి అందాలకు నెలవు. దట్టమైన అటవీ ప్రాంతం. కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత అర్బన్ పార్క్‌ను ఏర్పాటు చేశారు. అడవికే కొత్త అందాలను అద్దారు. హైదరాబాద్‌కు సమీపంలో ఉండడంతో ఇక్కడికి పర్యాటకుల తాకిడి పెరిగింది. వారాంతంలో కిటకిటలాడుతున్నది.

# వనానికి వసంతం

- 252 హెక్టార్లలో అర్బన్ పార్క్ ఏర్పాటు
- మంజీరా, హల్దీవాగులపై చెక్‌డ్యాంలు..
- సునీతా లక్ష్మారెడ్డికి జై కొడుతున్న ప్రజలు



నర్సాపూర్ నియోజకవర్గం ఆది నుంచీ బీఆర్‌ఎస్‌కు అండగా నిలుస్తున్నది. 2009, 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మదన్‌రెడ్డి విజయం సాధించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆశీస్సులతో సునీతాలక్ష్మారెడ్డి బీఆర్‌ఎస్ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా పనిచేసిన ఆమె మహిళల హక్కులు, వారి సంక్షేమానికి కృషి చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పనిచేశారు. లక్ష్మారెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేదలకు అండగా నిలుస్తున్నారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో కలిసి ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ ఎన్నికల్లో సునీతారెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించడానికి ప్రజలు సుముఖతతో ఉన్నారు.

### అభివృద్ధి కొత్తపుంతలు..

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవతో నర్సాపూర్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నది. నర్సాపూర్ అటవీ ప్రాంతంలో 252 హెక్టార్లలో అర్బన్ పార్క్‌ను ఏర్పాటు చేశారు. నర్సాపూర్‌లో రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. మంజీరా, హల్దీ వాగులపై 11 చెక్ డ్యాంలు నిర్మించి రైతుల సాగునీటి కష్టాలను తీర్చారు. మిషన్ కాకతీయ ద్వారా వందలాది చెరువులల్లో పూడిక తీశారు. దీంతో చెరువులల్లో నీటి నిల్వ సామర్థ్యం పెరిగింది. భూగర్భ జలాలు పెరిగి బోరు బావుల్లో నీరు పుష్కలంగా లభిస్తున్నది. వ్యవసాయ రంగానికి ఎంతో మేలు చేకూరింది. ఈ ప్రాంతమంతా సస్యశ్యామలంగా మారుతున్నది. మిషన్ కాకతీయతో మత్స్యసంపద బాగా పెరిగింది. మత్స్యకారులు ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు.

ప్రజల చిరకాల కోరికైన బస్‌డిపోను నిర్మించారు. నర్సాపూర్ మున్సిపాలిటీలో మున్సిపల్ కార్యాలయాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్, గ్రంథాలయం, సెగ్రిగేషన్ షెడ్లు ఏర్పాటు చేశారు. పేదల ప్రజలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మిస్తున్నారు. ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడం కోసం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని అందుబాటులోకి తెచ్చారు. పట్టణంలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ నిర్మించారు. జిల్లాల పునర్విభజన తర్వాత ఫోర్ లైన్ జాతీయ రహదారి నిర్మించారు. నియోజకవర్గంలో అర్హులైన రైతులందరికీ రైతుబంధు, రైతుబీమాను అందజేస్తున్నారు.



– నర్సాపూర్,నమస్తే తెలంగాణ



మిషన్ భగీరథ ద్వారా నియోజకవర్గంలో 248 వాటర్ ట్యాంకులను నిర్మించారు. 800 కిలోమీటర్ల దూరం పైప్‌లైన్ వేశారు. ఇంటింటికీ మంచినీటిని సరఫరా చేస్తున్నారు. గ్రామగ్రామాన వైకుంఠధామాలు, సెగ్రిగేషన్ షెడ్లు, పల్లెప్రకృతి వనాలు, మిషన్ భగీరథ ట్యాంకులు నిర్మించారు. ప్రతి గిరిజన తండాకు సీసీ రోడ్డు సౌకర్యాన్ని కల్పించారు.

# కేసీఆర్ స్వప్నం.. బలిజపల్లి

*తెలంగాణ వస్తే ఏమొస్తది?*
*కొత్త గ్రామపంచాయతీలు వస్తయి..*
*కొత్త పాలనా భవనాలు వస్తయి..*
*కొత్త పంచాయతీరాజ్ చట్టంతో చేసేదేంటీ?*
*మారుమూల గ్రామాల్లోనూ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వస్తది*
*30 రోజుల ప్రణాళికతో ఒరిగేదేంటీ..*
*అపరిశుభ్రత పరారైతది*
*గ్రామజ్యోతితో అయిందేంటీ?*
*తళతళ మెరిసే రోడ్లు వచ్చినయి..*
*పల్లె ప్రకృతి వనాలొచ్చినయి..*
*వైకుంఠధామాలొచ్చినయి.*
*మన ఊరు-మన బడితోని ఏమైతది?*
*మన గల్లీ బడులు కార్పొరేట్ ఇస్కూల్లు అయితయి*
*కొత్త కార్యదర్శులు ఏం జేస్తరు?*
*గ్రామాలు డిజిటల్ మయం అవుతయి..*
*పట్టణాల్లోనే లేని సీసీ కెమెరాలు వస్తయి..*
*గ్రామాన్ని మానిటర్ చేస్తరు..*
*కేసీఆర్‌తోని ఏం అయితది?*
*గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం సాకారమైతది..*
*బలిజపల్లిలాంటి గ్రామాలు తయారైతయి..*

**గాంధీజీ కలలుగన్న స్వరాజ్యం..**

- గ్రామజ్యోతితో మారిన గ్రామ రూపురేఖలు
- పట్టణాల తరహాలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ
- తెలంగాణ వికాస సమితి అధ్యయనంలో వెల్లడి
- ఆదర్శంగా నిలుస్తున్న వనపర్తి జిల్లాలోని గ్రామం



నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయం

తెలంగాణ సర్కార్ ఏం జేసినా తప్పుబట్టే ప్రతిపక్షాలకు సమాధానం.. బలిజపల్లి. తెలంగాణ ఆదర్శ పల్లెలకు నిదర్శనం బలిజపల్లి. ప్రగతికి కేరాఫ్ బలిజపల్లి. పారిశుద్ధ్య నిర్వహణ, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తళతళా మెరిసే రోడ్లు, కొత్త పంచాయతీ భవనం, పల్లె ప్రకృతివనం, వెల్‌నెస్ సెంటర్, కార్పొరేట్ స్కూళ్లను తలదన్నే పాఠశాల, వైకుంఠ ధామం.. ఇలా ఒక్కటేమిటీ.. సకల సదుపాయాలకు నిలయం బలిజపల్లి. గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం, సీఎం కేసీఆర్ స్వప్నం గ్రామజ్యోతికి నిదర్శనంగా నిలుస్తున్నది వనపర్తి జిల్లా ఘనపురం మండలంలోని బలిజపల్లి గ్రామం. సీఎం కేసీఆర్ నేతృత్వంలో స్వరాష్ట్రంలో రూపురేఖలు మారిపోయిన పల్లెలపై తాజాగా తెలంగాణ వికాస సమితి బృందం అధ్యయనం చేసింది. ఆ విశేషాలను 'నమస్తే'తో పంచుకున్నది.

సీఎం కేసీఆర్ సంకల్పం, రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పంచాయతీ రాజ్ చట్టం-2018 గ్రామాల రూపురేఖలనే మార్చేసింది. గతంలో ఎన్నడూ ఊహించని అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాల్లో జరిగాయి. పచ్చదనం, పారిశుధ్యం, గ్రామ పంచాయతీ భవనాలు, వైకుంఠ ధామాలు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణంతో పాటు అనేక ప్రగతి కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయి. రాష్ట్రంలోని అనేక గ్రామాల్లో పనులు పురోగతి దశలో ఉన్నాయి. వనపర్తి జిల్లా ఘనపురం మండలంలోని బలిజపల్లి ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. తెలంగాణ వికాస సమితి ఈ గ్రామంలో నిర్వహించిన క్షేత్రస్థాయి అధ్యయనంలో పంచాయతీరాజ్ చట్టంతో వచ్చిన ఫలితాలు, గ్రామాభివృద్ధికి సంబంధించిన అనేక విశేషాలు వెలుగులోకి వచ్చాయి.

తెలంగాణ పల్లెల్లో జరిగిన అభివృద్ధి ప్రత్యక్షంగా పరిశీలించేందుకు తెలంగాణ వికాస సమితి బృందం వనపర్తి జిల్లా బలిజపల్లి గ్రామానికి వెళ్లింది. ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ రంగాల అభివృద్ధిని ప్రత్యక్షంగా పరిశీలించి ఓ నివేదిక రూపొందించింది. ఈ పర్యటనలో బృందం సభ్యులు ఏ శ్రీనివాస్, విజయానంద్, ఆసరి రాజు, వీర్రాజు, ప్రభాకర్, సుబ్బన్న, భాస్కర్ రావు, వీరయ్య, వెంకటయ్య, బలరాం తదితరులు పాల్గొన్నారు. ప్రత్యక్ష పరిశీలన ద్వారా గ్రామాభివృద్ధిని అధ్యయనం చేశారు. వారు పరిశీలించిన విషయాలు, గ్రామస్తులు తమతో పంచుకున్న అభిప్రాయాలను వెల్లడించారు.

పల్లెలు ప్రగతిపథంలో నడవాలంటే ప్రభుత్వ పాలనా విధానాలు, సీఎం సంకల్పంతో పాటు సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజల సహకారం ఎంతో అవసరం. తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన పంచాయతీ రాజ్ చట్టం-2018 సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి విధులు, బాధ్యతలను పునర్ నిర్వచించింది. వీటిని సద్వినియోగం చేసుకున్న అనేక గ్రామాలు అభివృద్ధి కేంద్రాలుగా మారాయి. గ్రామీణాభివృద్ధి గురించి మాట్లాడుకోవడం, వాటి కోసం ప్రణాళికలు రూపొందించుకోవడం, పథకాలు ప్రారంభించడంతోనే సరిపోదు. సర్పంచ్, కార్యదర్శి సమన్వయంతో సాగితేనే ఆ ఫలాలు ప్రజలకు అందుతాయనేది వారి పరిశీలనలో తేలింది. ఈ పర్యటన సందర్భంగా గ్రామ సర్పంచ్ డాక్టర్ జయంతి తాను గ్రామాభివృద్ధి కోసం రూపొందించుకున్న ప్రణాళికలు, వాటి అమలు కోసం చేసిన కృషిని వివరించారు.

## 30 రోజుల ప్రణాళికతో సమగ్రాభివృద్ధి

రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 30 రోజుల ప్రణాళిక రాష్ట్రంలోని అనేక గ్రామాల్లో మార్పునకు నాంది పలికింది. 30 రోజుల్లో ఏం చేస్తారు? ఏం మారుతుందనే విమర్శలూ వచ్చాయి. వాటిని పట్టించుకోకుండా గ్రామంలో పేరుకుపోయిన చెత్త, రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లు, శిథిలావస్థలో ఉన్న ఇండ్లను ప్రభుత్వం అందించిన ట్రాక్టర్ సాయంతో తొలిగించారు. పల్లె ప్రకృతి వనంలో నాటిన మొక్కలు ఇప్పుడు పెద్ద వనంలా మారాయి. గ్రామ సభ అనుమతితో రూ. 5 లక్షల వరకు అభివృద్ధి పనులు చేసుకునేలా రాష్ట్ర ప్రభుత్వం జీవో 18 తెచ్చింది. దాన్ని సద్వినియోగం చేసుకుని బృహత్ ప్రకృతి వనం కింద పది ఎకరాల్లో చెట్లు నాటడమే కాదు.. వాటిని సంరక్షిస్తున్నారు. బోర్లు ఏర్పాటు చేసి ప్రతి మొక్కకూ నీళ్లు అందించడం వల్ల అవి పెద్ద పెద్ద వృక్షాలయ్యాయి. మిషన్ భగీరథ ద్వారా కొత్తగా నిర్మాణమైన కొన్ని ఇండ్లు మినహా గ్రామంలోని ప్రతి ఇంటికీ తాగు నీటి కనెక్షన్ ఇచ్చారు.




## పంచాయతీ కార్యాలయ నిర్మాణం

ప్రభుత్వం ప్రతి గ్రామానికి ఒక పంచాయతీ కార్యదర్శిని నియమించింది. వారు చేయాల్సిన విధుల గురించి చట్టంలోనే స్పష్టంగా పేర్కొన్నది. గతంలో ఆ ఊరి పంచాయతీ కార్యాలయం చిన్నగా ఉండేది. గ్రామసభ పెట్టుకోవాలంటే అందుకవసరమైన సౌకర్యాలు లేక గుడి దగ్గర కూర్చునేవారు. దీంతో అంతా ఒక్కచోట కూర్చుని మాట్లాడుకుని, పని చేసుకునేలా అన్ని సౌకర్యాలతో కొత్త పంచాయతీ కార్యాలయాన్ని నిర్మించారు. గ్రామసభ నిర్వహించుకోవడానికి అనుగుణంగా షెడ్డు కట్టారు. మహిళలు ప్రత్యేకంగా సమావేశం కావడానికి పైన ఒక హాల్ ఏర్పాటు చేశారు. చుట్టూ ప్రహరీ ఏర్పాటు చేసి కార్యాలయం ఎదుట, చుట్టుపక్కల పూలు, పండ్ల మొక్కలు నాటారు. ఇప్పుడు ఆ పరిసర ప్రాంతమంతా పచ్చగా, పరిశుభ్రంగా మారింది. జూనియర్ గ్రామపంచాయతీ సెక్రటరీలను నియమించి ప్రభుత్వం వారికి విశిష్ట అధికారాలను ఇవ్వడంతో సర్పంచ్‌ల పని సులభమైంది. న్యాయంగా ప్రజలకు, గ్రామానికి సేవ చేయాలనే దృక్పథం కొత్తగా ఉద్యోగంలో చేరిన యువకుల్లో ఉంటుంది. కార్యదర్శితో కలిసి సర్పంచ్ అన్ని పనులను ఒక దాని తర్వాత మరొకటి పూర్తి చేశారు.

## అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పూర్తైన మొదటి గ్రామం

సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన జయంతికి సమస్యలు స్వాగతం పలికాయి. గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం, అబ్దుల్ కలాం సూచించిన పీయూఆర్‌ఏ (ప్రొవిజన్ ఆఫ్ అర్బన్ ఎమినిటీస్ ఇన్ రూరల్ ఏరియాస్) నమూనా నూతన పంచాయతీ రాజ్ చట్టంలో ఉన్నాయి. అందుకే ముందుగా గ్రామంలో పేరుకుపోయిన చెత్తను తీసివేయాలని సర్పంచ్ సంకల్పించారు. సర్పంచ్, గ్రామ కార్యదర్శి సమన్వయం, ప్రజల సహకారంతో ఎక్కడా చెత్త లేకుండా శుభ్రం చేశారు. మొదట గ్రామంలో రోడ్లు వేయాలని అనుకున్నా మురుగు కాలువ ఎత్తులో ఉండటం, రోడ్డు కిందికి ఉండటం వల్ల మురుగంతా రోడ్ల పైనే నిలిచిపోయేది. దీంతో రోడ్ల నిర్మాణం కంటే ముందు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించుకుని పనులు మొదలు పెట్టారు. ప్రస్తుతం ఒకటి రెండు చోట్ల మినహా పనులన్నీ పూర్తయ్యాయి. ఆ తర్వాతే రోడ్లు వేశారు. ఇంత కాలం వాళ్లు ఊహించిన దానికి భిన్నంగా గ్రామంలో పనులు జరగడంతో సొంతూరి వాళ్లే ఆశ్చర్యపోయారు. పెద్దమందడి మండలంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి చేసిన మొదటి గ్రామం బలిజపల్లి కావడం గమనార్హం. ఇది జరిగిన తర్వాత చుట్టుపక్కల గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, ప్రజలు వచ్చి ఈ గ్రామాన్ని సందర్శించి తమ గ్రామాల్లోనూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టారు. ఇదంతా ప్రభుత్వం తెచ్చిన నూతన పంచాయతీ రాజ్ చట్టం, పంచాయతీ రాజ్ శాఖ విభాగం, స్థానిక మంత్రి నిరంజన్ రెడ్డి అందించిన సహకారంతోనే సాధ్యమైంది.




వైకుంఠ ధామం

## మన ఊరు-మన బడితో మారిన పాఠశాల స్వరూపం

గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 450 మంది పిల్లలున్నారు. మన ఊరు-మన బడి కార్యక్రమం కింద ప్రహరీ నిర్మించారు. ప్రాథమిక పాఠశాలలో తాగునీరు, మధ్యాహ్న భోజనం వండేందుకు వసతి కల్పించారు. ఎంపీటీసీ నిధులతో అసంపూర్తిగా ఉన్న టాయిలెట్లను పూర్తిచేశారు. పాఠశాల ఎదుట డయాస్ నిర్మాణం, ఆట స్థలాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన ఆర్థిక సాయాన్ని దాతలు సత్యశీలా రెడ్డి, రవీందర్ రెడ్డి అందించారు. రైతువేదిక, వైకుంఠ ధామం, ప్రభుత్వ ఆఫీసుల ప్రాంగణాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. గ్రామంలోని సబ్ సెంటర్‌ను అప్‌గ్రేడ్ చేయించి వెల్‌నెస్ సెంటర్‌గా మార్చారు. అక్కడ రోజూ ఎంబీబీఎస్ డాక్టర్ వైద్యసేవలు అందిస్తున్నారు. ఊరు బాగుపడాలని ఉత్త మాటలు చెప్పినంత మాత్రాన ఎలాంటి మార్పూ రాదు. పాలకుల పాలనా విధానాలు, దృఢ సంకల్పం, సర్పంచ్ , కార్యదర్శుల కమిట్‌మెంట్, గ్రామస్తుల సహకారం ఉంటే ఐదేండ్లలో ఎలాంటి మార్పు సాధ్యమవుతుందో బలిజపల్లి గ్రామం నిరూపించింది. ఐదేండ్ల కిందట అక్కడ పరిస్థితులు ఎలా ఉండేవో, ప్రస్తుతం ఎలా ఉన్నదో అక్కడికి వెళ్లిన తెలంగాణ వికాస సమితి రాష్ట్ర బృందానికి ఆ గ్రామస్తుల అనుభవాల ద్వారా తెలిసింది. కొత్త పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం బలిజపల్లి బాటలోనే రాష్ట్రంలోని అనేక గ్రామ పంచాయతీల రూపురేఖలు మారిపోయాయి. తెలంగాణ వస్తే ఏమొస్తుందనే ప్రశ్నలకు రాష్ట్ర వ్యాప్తంగా అనేక గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని చూస్తే సమాధానం దొరుకుతుంది.

... కిశోర్ శుక్లా

## మైండ్ స్పేస్ జంక్షన్.. నో టెన్షన్





మైండ్ స్పేస్ జంక్షన్.. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులతో పాటు సాధారణ ప్రజల ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టింది. కొండాపూర్ టు బంజారాహిల్స్, టోలిచౌకి టు హైటెక్ సిటీ.. కూకట్‌పల్లి ప్రాంతాలకు నిత్యం వేలాది వాహనాలు ఈ జంక్షన్ గుండానే ప్రయాణిస్తుంటాయి. ట్రాఫిక్ పరంగా చిన్నపాటి సమస్య కూడా తలెత్తకుండా ప్రభుత్వం ఈ జంక్షన్‌ను ఏర్పాటు చేసింది. పైన ఫ్లైఓవర్, కింద అండర్ పాస్, మధ్యలో రోడ్డు మార్గం ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా, తక్కువ సమయంలో ప్రజలు తమ గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. రాత్రి వేళల్లో సాఫ్ట్‌వేర్ కంపెనీల భవనాలు విద్యుత్ కాంతుల వెలుగులతో మిరుమిట్లు గొలుపుతాయి. ఈ సుందర చిత్రాలను యువత, పర్యాటకులు తమ సెల్‌ఫోన్లు, కెమెరాల్లో బంధించడం నిత్యం ఇక్కడ కనిపిస్తుంటుంది.

**షహర్ కీ బాత్**

## ₹5 రూపాయల భోజనం.. సామాన్యుడి బలం

నేను క్యాబ్ డ్రైవర్‌గా పని చేస్త. పొద్దున్నే బయటికి పోత. స్కూల్‌కు పోయే మా పిల్లల్ని చూసుకోవాలె కాబట్టి మా ఆవిడ నేను బయలుదేరే టైమ్‌కి లంచ్ బాక్స్ రెడీ చేయలేదు. సిటీల ఏ హోటల్‌ల కాదు రోడ్డు పక్కన లంచ్ చేసినా 80, 70 రూపాయలయితది. రోజూ అట్లనే తింటే నెలకు రెండు వేలు అయితయి. మేం సంపాదించేదే తక్కువ. ఇట్ల బయట తిండికి ఖర్చయిపోతే మిగిలేదేమీ ఉండదు. మాలాంటి వాళ్లకు అయిదు రూపాయలకే భోజనం పెడుతున్నది. తెలంగాణ వచ్చినంక మాకు ఆకలి తిప్పలు పోయినయ్. నాలాంటి డ్రైవర్లే కాదు డెయిలీ వేజ్ లేబర్, దవాఖానకు ఊళ్ల నుంచి వచ్చినోళ్లు తింటున్నరు. హైటెక్ సిటీకెల్లి అరవై వేల దాక సంపాదించే సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు గూడ తింటున్నరు. ఈ భోజనం చాలా మంచిగుంటది. మామిడి కాయ పచ్చడి, పప్పుతోపాటు దోసకాయ, వంకాయ, టమాట, ములక్కాయలు, క్యారెట్, క్యాబేజీతో చేసిన ఏదో ఒక కూర ఇస్తరు. ఒక వాటర్ ప్యాకెట్ కూడా ఇస్తరు. రోజూ ఎక్కడున్నా లంచ్ టైమ్‌కు ఐదు రూపాయలు ఇచ్చి తింటున్న. ఆకలి బాధ లేదు.



- శ్రీనివాస్ గౌడ్, క్యాబ్ డ్రైవర్, హైదరాబాద్